## అధ్యాయము 2

# ధాన్య నైవేద్యాలు

లేవీయకాండములోని ఈ భాగములో చర్చించబడిన రెండవ విధమైన అర్పణ ఏమనగా "ధాన్య నైవేద్యము," అది గోధుమపిండి లేదా బార్లీతో కూడుకొనియుండవలెను. ఈ అధ్యాయములో నియంత్రించబడిన అర్పణ యొక్క హెబ్రీ పదమేమనగా מִנְחָה (మిన్కాహ్), దాని అక్షరాలా అర్థము "బహుమానము." ఇది "కొన్నిసార్లు అర్పణలకు సాధారణ పదంగా ఉపయోగించబడింది, [కానీ] తృణధాన్యాలకు లేదా భోజన నైవేద్యాలకు సాంకేతిక పదంగా ఉపయోగించబడింది."[1] దాని యొక్క ఆచారపరమైన ఉపయోగము కాకుండా, "'బహుమానము' లేదా 'నివాళి' అని ఆ పదమునకు అర్థము (ఉదా., ఆది. 32:13; 2 సమూ 8:6)" మరియు ఇది బహుశా "కృతజ్ఞతలు చెల్లించుటను" వక్కాణిస్తుంది అని R. Laird Harris చెప్పారు.[2] CEVచే కృతజ్ఞతలు చెల్లించుట అను ఆలోచనను బలపరుస్తుంది, ఇది *minchah* asను "కృతజ్ఞతలు చెల్లించుట" (2:1) అని అనువదిస్తుంది. లేవీయకాండము 2 ఈ పదమును సాంకేతికంగా "ధాన్య నైవేద్యము" (NASB; NIV; NKJV; NRSV; REB), మరియు "తృణధాన్యాల నైవేద్యము" (RSV; NAB; NJB), లేదా "భోజన నైవేద్యము" (ASV; NJPSV) అని అనువదించింది.[3]

ధాన్య నైవేద్యము అనునది దహనబలి వంటిదే, దానిని "యెహోవా యొద్దకు" తేవలెను (2:1; 1:2 చూడండి) మరియు దానియొక్క ఒక భాగమును బలిపీఠము మీద అర్పించవలెను మరియు అది "యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా" పరిగణించబడుతుంది (2:2; 1:9 చూడండి). ఇది వ్యత్యాసమైనది ఎందుకనగా దానిని తెచ్చిన వ్యక్తికి అది ప్రాయశ్చిత్తము నియ్యదు. అంతేకాక, అర్పణలో కేవలం కొద్ది మొత్తం మాత్రమే అగ్నిలో కాల్చవలెను; మిగిలినది వారు తినులాగున యాజకులకు ఇయ్యవలెను.

2వ అధ్యాయము మూడు విభాగాలుగా విభజించవచ్చును. ఇది మొదటిగా కాల్చని ధాన్య నైవేద్యమును గూర్చిన నియమములనిచ్చును. రెండవది, ఒక వ్యక్తి కాల్చిన అర్పించునప్పుడు వాడు ఏమి చేయవలెను అనుదాని గూర్చి చెప్తుంది. చివరిగా, ధాన్యము యొక్క ప్రథమఫలములు ఎలా అర్పించవలెను అనుదాని గూర్చి ప్రత్యేక సూచనలనిస్తుంది.

### కాల్చని ధాన్యపు అర్పణ (2:1-3)

**[1]ఒకడు యెహోవాకు నైవేద్యము చేయునప్పుడు అతడు అర్పించునది**

**గోధుమపిండిదై యుండవలెను. అతడు దానిమీద నూనె పోసి సాంబ్రాణి వేసి [2]యాజకులగు అహరోను కుమారులయొద్దకు దానిని తేవలెను. అందులో నుండి యాజకుడు తన చేరతో చేరెడు నూనెయు చేరెడు గోధుమపిండియు దాని సాంబ్రాణి అంతయు తీసికొని యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా బలిపీఠముమీద అందులో ఒక భాగమును జ్ఞాపకార్థముగా దహింపవలెను. [3]ఆ నైవేద్య శేషము అహరోనుకును అతని కుమారులకును ఉండును. యెహోవాకు అర్పించు హోమములలో అది అతిపరిశుద్ధము.**

2వ అధ్యాయము ఆరంభములో కూడా, అర్పణలకు సంబంధించి దేవుడు ఇంకను మోషేతో మాట్లాడుచున్నాడు.

**వచనము 1.** దహనబలి వలె, **ధాన్య నైవేద్యము** కూడా **యెహోవాకు** ఒక స్వేచ్ఛార్పణయే. "ఒకడు . . . అర్పింపవలెను" అని చెప్పుటకు బదులు, **ఒకడు నైవేద్యము చేయునప్పుడు** . . . అని సూచనలు మొదలవుతాయి. అలాంటి అర్పణను ఎవరైనా స్వచ్ఛందముగా ఎందుకు తెస్తారు? ధాన్యపు అర్పణ అనునది "ఒక జంతువును అర్పించుటకు సామర్థ్యములేని వారికి తక్కువ ఖరీదైన దహనబలిగా పనిచేసింది."[4] ఆలాగైతే, ఈ బలి పేద ప్రజలు యెహోవాకు అర్పణ చేయగలిగేలా చేసింది. ధాన్యపు నైవేద్యము ఇచ్చుటకు గల అవకాశము, పశువులు లేదా గొర్రెలను పెంచినవారిలాగే, తన ఫలమును దేవునికి అర్పించుటకు ఒక వ్యవసాయకునికి, రైతుకు సాధ్యమయ్యేలా చేస్తుందని మరియొక అనువాదం తెలుపుతుంది.[5]

దహనబలి మరియు ధాన్యనైవేద్యము రెండూ కూడా ఆరాధికుడు తీసుకురాగల ఉత్తమమైనదానితో కూడుకొనియున్నది. ఇది **నూనె** (బహుశా ఒలీవ నూనె) కలిపి మరియు **సాంబ్రాణి** వేసిన కాల్చని **గోధుమపిండి** యొక్క అర్పణగా చెప్పవచ్చు. ఆ రెండు పిండి యొక్క రుచిని మరియు వాసనను మంచిగా వచ్చేలా చేసాయి. అంతేకాక, ధూపం కొనుగోలు చేయుటకు ఖరీదైనది. కాబట్టి, ధాన్య నైవద్యమును తెచ్చువాడు అతనికి ఏమి ఖరీదు చేయనిదానిని దేవునికి ఇచ్చుటలేదు.

**వచనము 2.** ఆరాధికుడు నూనె మరియు సాంబ్రాణితో చేర్చబడిన పిండిని తెచ్చిన తరువాత, యాజకుడు బాధ్యత చేపట్టును; బలిపీఠముమీద బలిని పేర్చుటకు **యాజకులు** మాత్రమే అధికారం కలిగినవారు. నైవేద్యము యొక్క ఒక భాగమును **యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా బలిపీఠముమీద దహింపవలెను** అని యాజకుడు సూచింపబడెను. వేరొక మాటలో చెప్పాలంటే, అది యెహోవాను సంతోషపరుస్తుంది మరియు బలిని తెచ్చిన వ్యక్తిని ఇష్టపడేలా చేస్తుంది.

బలిపీఠముమీద యాజకునిచే దహించబడిన ధాన్య నైవేద్యము యొక్క ఒక భాగమును **జ్ఞాపకార్థము భాగంగా** పిలువబడుతుంది. ఈ వ్యక్తీకరణ యొక్క ప్రాముఖ్యత స్పష్టముగా లేదు. ఒక సూచన ఏమనగా "జ్ఞాపకార్థ భాగం" పూర్ణ అర్పణకు ప్రాతినిధ్యం వహిస్తుంది. మరియొక ఆలోచన ఏమనగా దేవుడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి విడిపించి వారితో నిబంధన చేసుకొని, తన ప్రజలగా చేసుకొనినప్పుడు దేవుడు వారికి ఏమి చేసెనో అనుదానిని జ్ఞాపకము చేయుటకు ఈ భాగము ఉద్దేశింపబడింది. మూడవ అవకాశమేమనగా, బలియాగము యొక్క "జ్ఞాపకార్థ భాగం" ద్వారా తనను దీవించుటచే

అతనిని “జ్ఞాపకము” చేసికొనమని ఆరాధికుడు దేవుని అడుగుతున్నాడు.[6] బహుశా “జ్ఞాపకార్థ భాగం” ఈ ఉద్దేశాల అన్నిటికొరకు పనిచేస్తుంది.

**వచనము 3.** ఈ వచనము ప్రకారము, **నైవేద్య** శేషము యాజకులైన **అహరోనుకును మరియు అతని కుమారులకును** లేదా సంతానమునకును చెందుతుంది. అది అతిపరిశుద్ధమైన ప్రభువుకు అర్పింపబడినది కాబట్టి, పవిత్ర గుడారపు సమీపంలో ఉన్న పరిశుద్ధ బలిపీఠము మీద దానిలోని కొంత భాగాన్ని దహించినందున, అది **అతిపరిశుద్ధముగా** పరిగణించబడుతుంది. తరువాత యెహోవా ఇలా ప్రత్యక్షపరచెను, అది “అతిపరిశుద్ధమైన స్థలము” కాబట్టి, యాజకులు దానిని పరిశుద్ధ స్థలములో తినవలెను - “గుడారపు ఆవరణములో” (6:16). Jacob Milgrom ఇలా వ్యాఖ్యానించారు,

> . . . దానిని యాజకులు బలిపీఠము దగ్గరనున్న పరిశుద్ధ ఆవరణములో మాత్రమే తినవలెను (cf. 6:26-29; 10:12-13; 24:9; సంఖ్యా. 18:9-10), అయితే “పరిశుద్ధమైన” పైవరతులను [యాజకుని “ప్రోత్సాహకాలు” మరియు ప్రయోజనాలు] యాజకుని కుటుంబము యొక్క పవిత్ర సభ్యులు ఏ పవిత్ర స్థలములోనైనా తినవచ్చు (10:14-15; 22:1-16; సంఖ్యా. 18:11-19).[7]

ధాన్య నైవేద్యములోని యాజకుని భాగము వారి మద్దతులలో ఒక ముఖ్యమైన భాగమును అందిస్తుంది.[8]

## కాల్చిన ధాన్యము యొక్క అర్పణలు (2:4-10)

**4నీవు పొయ్యిలో కాల్చిననైవేద్యము చేయునప్పుడు అది నూనె కలిసినదియు, పొంగనిదియునైన గోధుమపిండి అప్పడములే గాని నూనె రాచినదియు పొంగనిదియునైన పూరీలేగాని కావలెను. 5నీ అర్పణము పెనముమీద కాల్చిన నైవేద్యమైనయెడల అది నూనె కలిసినదియు పొంగనిదియునైన గోధుమపిండిదై యుండవలెను. 6అది నైవేద్యము గనుక నీవు దాని ముక్కలుగా త్రుంచి వాటిమీద నూనె పోయవలెను. 7నీవు అర్పించునది కుండలో వండిన నైవేద్యమైన యెడల నూనె కలిసిన గోధుమపిండితో దానిని చేయవలెను. 8వాటితో చేయబడిన నైవేద్యమును యెహోవాయొద్దకు తేవలెను. యాజకునియొద్దకు దానిని తెచ్చిన తరువాత అతడు బలిపీఠము దగ్గరకు దానిని తేవలెను. 9అప్పుడు యాజకుడు ఆ నైవేద్యములో ఒక భాగమును జ్ఞాపకార్థముగా తీసి బలిపీఠముమీద యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా దాని దహింపవలెను. 10ఆ నైవేద్య శేషము అహరోనుకును అతని కుమారులకును జెందును. యెహోవాకు అర్పించు హోమములలో అది అతిపరిశుద్ధము.**

ధాన్యపు నైవేద్యము కాల్చని పిండితో కలిగియుండగా, వండిన ధాన్యముతో కూడా అది చేయబడును. అలాంటి అర్పణలకు సూచనలను మనం 2:4-10లో కనుగొనగలము మరియు సాధారణంగా 2:1-3లో ముందే ఇయ్యబడిన నియమాలను నకిలీ చేస్తుంది.

**వచనములు 4-10.** స్పష్టంగా, **ధాన్య నైవేద్యము** వండుటను గూర్చి మూడు పద్ధతులు ఈ వాక్యభాగంలో చూపబడినది. (1) ఒకటవది ఏమనగా **పొయ్యిలో** కాల్చుట ద్వారా ధాన్యమును వండవలెను (2:4). (2) **పెనముమీద** తన అర్పణను సిద్ధపరచవలెను (2:5). (3) ఇంకొక విధానం ఏమనగా ధాన్యమును **కుండలో**[9] వండవలెను (2:7). అందువలన ధాన్య నైవేద్యము ఎలా తయారుచేయవలెను అనుదాని గూర్చి ఆరాధికుడు వివిధరకాల ఎంపికలను పొందుకున్నాడు. వండకుండా దానిని అర్పించవచ్చు, లేదా ఏ విధంగానైనా వండి అతడు యాజకునికి ఇయ్యవచ్చు. అర్పణ వండనిదైనా లేదా వండినదైనా (మరియు అది ఎలా వండబడినది) అనునది పూర్తిగా ఇశ్రాయేలీయుల ఇష్టప్రకారము చేయవచ్చు.

ఈ అర్పణలన్నిటిలో సాధారణంగా కనబడే నాలుగు విషయాలను ఈ వాక్యభాగం చూపిస్తుంది: (1) అవి **గోధుమపిండితో** (2:4-7) చేయవలెను. (2) వారు దానిలో **నూనె** కలపవలెను (2:4-7). (3) ఆ నైవేద్యములో ఒక **భాగమును జ్ఞాపకార్థముగా** తీసి **బలిపీఠముమీద యెహోవాకు ఇంపైన సువాసనగల హోమముగా** దాని దహింపవలెను (2:9). (4) ఆ **నైవేద్య శేషము** యాజకులకు చెందును మరియు అది **అతిపరిశుద్ధముగా** సూచింపబడును (2:10).

## ధాన్య నైవేద్యములకు సంబంధించి ప్రత్యేక నియమాలు (2:11-16)

**11మీరు యెహోవాకు చేయు నైవేద్యమేదియు పులిసి పొంగినదానితో చేయకూడదు. ఏలయనగా పులిసినదైనను తేనెయైనను యెహోవాకు హోమముగా దహింపవలదు.**
**12ప్రథమఫలముగా యెహోవాకు వాటిని అర్పించవచ్చును గాని బలిపీఠము మీద ఇంపైన సువాసనగా వాటి నర్పింప వలదు. 13నీవు అర్పించు ప్రతి నైవేద్యమునకు ఉప్పు చేర్చవలెను. నీ దేవుని నిబంధనయొక్క ఉప్పు నీ నైవేద్యము మీద ఉండవలెను, నీ అర్పణలన్నిటితోను ఉప్పు అర్పింపవలెను. 14నీవు యెహోవాకు ప్రథమఫలముల నైవేద్యమును చేయునప్పుడు సారమైన భూమిలో పుట్టిన పచ్చని వెన్నులలోని ఊచబియ్యమును వేయించి విసిరి నీ ప్రథమఫలముల నైవేద్యముగా అర్పింపవలెను.**
**15అది నైవేద్యరూపమైనది, నీవు దానిమీద నూనెపోసి దాని పైని సాంబ్రాణి వేయవలెను.**
**16అందులో జ్ఞాపకార్థమైన భాగమును, అనగా విసిరిన ధాన్యములో కొంతయు, నూనెలో కొంతయు, దాని సాంబ్రాణి అంతయు యాజకుడు దహింపవలెను. అది యెహోవాకు హోమము.**

ఏ విధమైన ధాన్యపు నైవేద్యం అర్పించాలో ఎన్నుకొనుటలో యెహోవా ఆరాధికుని యొక్క విస్తృత అక్షాంశమునకు అనుమతించెను, కానీ ఆయన ప్రతిదానిని వ్యక్తి యొక్క అభిష్టానికి విడిచిపెట్టలేదు. వారు అర్పణలు చేయునప్పుడు ప్రజలు అనుసరించవలసిన ప్రతికూల మరియు సానుకూల నియమాలను దేవుడు చేర్చెను.

**వచనము 11.** ప్రతికూలమైన దృష్టికోణంలో, అగ్నిచే అర్పింపబడే (మరియు "బలిపీఠముపై ఇంపైన సువాసనగా పైకి [వెళ్లే]"; 2:12) **ఏ ధాన్య నైవేద్యము** కూడా **పులిసి పొంగినదానితో** చేయకూడదని 11వ వచనం ఆజ్ఞాపిస్తుంది. అదేవిధంగా **తేనెను**

కూడా కలుపకూడదు. ధాన్య నైవేద్యముగా అర్పించు రొట్టెల మరియు కేకుల తయారీలో పులిసినదానిని మరియు తేనెను కలపకపోవడానికి గల కారణము పేర్కొనబడలేదు. క్షీణత, క్షయత, మరియు మరణంతో పులిసిన పిండి మరియు తేనెకు ఉన్న అనుబంధము కారణంగా వీటిని మినహాయించారని ఒక సాధారణ భావన.[10] అయితే, "పులిసినది మరియు తేనె ప్రథమఫలముల అర్పణలో భాగము గనుక, వాటిని అపవిత్రముగా లేదా చెడ్డదానికి సంకేతముగా భావించకూడదు" అని R. K. Harrison పేర్కొనెను (cf. నిర్గమ. 23:16-17; 34:22-23; లేవీ. 23:17-18)."[11] అతడు ఇంకా తెలియజేస్తూ,

> పులిసినది అవినీతి ప్రక్రియకు సంకేతముగా ఉన్నదని కొందరు రచయితలు చెప్పినట్లు, చెప్పుట సరైనది కాదు, ఎందుకనగా పులిసినది భోజనమునకు కలిపినప్పుడు దానిని పాడుచేయుటకు బదులు అది ఆ వండిన దానియొక్క రుచిని, వండిన విధానమును మరియు జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది మరియు పెంచుతుంది.[12]

అన్యదేవతల ఆరాధికులు వారి ధాన్య నైవేద్యాలలో వాటిని ఉపయోగించినందున బహుశా ధాన్య నైవేద్యాలనుండి పులుసినదానిని మరియు తేనెను నిషేదించుట అవసరమైయుండొచ్చు. అది ఇచ్చుటకు ఏ కారణమైనప్పటికి, పరిమితి అనునది స్పష్టంగా ఉంది: ధాన్య నైవేద్యము వండినప్పుడు, అది పులిసినదానితో గాని తేనెతో గాని సిద్ధపరచకూడదు.

**వచనము 12.** వేరే విధమైన ధాన్య నైవేద్యమును గూర్చి ఈ వచనము మాట్లాడుతుంది, **ప్రథమఫలముల అర్పణ** (רֵאשִׁית, *రెషిత్*).ఈ విధమైన ధాన్య నైవేద్యం బలిపీఠము మీద దహించలేము కానీ యాజకులకు ఇయ్యబడింది కాబట్టి (23:10, 11; సంఖ్యా. 18:12; ద్వితీ. 18:4), పులిసినది నిషేదించే నియమం దీనికి వర్తించదు.[13]

**వచనము 13.** సానుకూల దృక్పథంలో, పులిసినది నిషేదించబడినప్పుడు **ప్రతి ధాన్య నైవేద్యముకు ఉప్పు** అవసరమైనదని 13వ వచనం యొక్క నియమం తెలుపుతుంది. మరలా, ఈ అవసరానికి గల సూత్రము వివరించబడలేదు. **నీ దేవుని నిబంధన యొక్క ఉప్పు** అను వివరణాత్మక వాక్యం బలిలో ఉప్పు చేర్చుట అనునది దేవుని మరియు ఇశ్రాయేలునకు మధ్య నిరంతర నిబంధనకు చిహ్నంగా ఉద్దేశించబడినదని సూచిస్తుంది (సంఖ్యా. 18:19; 2 దిన. 13:5 చూడండి). పురాతన ప్రపంచంలో ఉప్పును సంరక్షించేదానిలాగా ఉపయోగించేవారు, అందుచేత ఈ ఆలోచన దానిపై ఆధారపడియున్నది. ఈ ఆజ్ఞ వెనుక ఉన్న ఖచ్చితమైన కారణం తెలియకపోయినప్పటికీ, నియమం అనునది స్పష్టంగా చెప్పబడింది: వండిన ధాన్య నైవేద్యములన్నిటిలో ఉప్పును చేర్చవలెను.

**వచనములు 14-16.** ప్రథమఫలములు మరియు ధాన్య నైవేద్యములు దేవునికి ఎలా సమర్పించాలి అను దానిని గూర్చి ఈ వచనాలు వివరిస్తున్నాయి. వారు "ప్రథమ ఫలములు" అను మాట ఉపయోగించకపోయినా, **మొదటిగా పండినవి** అను పదము అదే అర్థాన్ని కలిగి ఉంది (2:14). ఇతర చట్టాలు ఇశ్రాయేలీయులు వారి కోత యొక్క "ప్రథమ ఫలములను" యాజకులకు సమర్పించవలెను అని తెలియజేస్తున్నాయి

(23:10, 11; సంఖ్యా. 18:12; ద్వితీ. 18:4). స్పష్టముగా, ఆరాదికుడు తన ప్రథమఫలములను గుడారము యొద్దకు తీసుకొని వచ్చినప్పుడు ఏమి చెయ్యాలో వివరించుటకు ఈ శాసనం ఇవ్వబడింది. యాజకులు తమ భాగమును పొందకముందే, దానిలో కొంత భాగము ఆరాదికుడు దేవునికి సమర్పించాలి, దానిపై **నూనె** మరియు **సాంబ్రాణి** వేయవలెను (2:15). ఆ భాగము అప్పుడు బలిపీఠము మీద **యెహోవాకు హోమముగా** దహించబడుతుంది (2:16). స్పష్టముగా, మిగిలిన ప్రథమఫలములు యాజకులకులవి.

## ధాన్య నైవేద్యము యొక్క ప్రాముఖ్యత

దానంతటఅదే, కృతజ్ఞతలు చెల్లించుట అనుదానిని నొక్కి చెప్పుటకు ధాన్య నైవేద్యం చెప్పబడింది. ఇది దేవుడు ఆయన ప్రజలకిచ్చు బహుమానములన్నిటికీ స్పందనగా దేవునికిచ్చు "బహుమానము." అది "యెహోవాకు ఇంపైన సువాసనకు" (2:2) దారితీసింది కాబట్టి, దేవుని యొక్క అంగీకారమును పొందినదను ఉద్దేశమును అది కలిగియుంటుంది అని చెప్పబడింది.

ఇలాంటి అర్పణను ఉదార స్వభావము కలిగిన తండ్రి పట్ల గొప్పవాడైన కుమారుని యొక్క స్పందనతో పోల్చవచ్చు. "కృతజ్ఞతలు తెలుపుటకు" మరియు ఆయన తన తండ్రి యొక్క దయ నిరంతరం అనుకూలముగా ఉండుటకు ఆయన తన తండ్రికి బహుమానమును ఇచ్చును. "[ధాన్య నైవేద్యము] అనునది మానవుని యొక్క విధేయతతో కూడిన బహుమానమును సూచిస్తుంది, అందుకే సమృద్ధిగా తనకు దయచేసిన దానిలోని భాగమును అర్పించుట ద్వారా అన్నిటిమీదనున్న మరియు తనమీదనున్న దేవుని యొక్క సర్వాదిపత్యమును అతడనుగ్రహించెను" అని F. Meyrick వ్రాసెను.[14]

అయితే, ధాన్య నైవేద్యము అనునది అరుదుగా అర్పించబడును అని అది తరచూ గుర్తిస్తుంది. పానీయ అర్పణతో పాటు, జంతువులు బలి అర్పించబడినప్పుడు, ఒక బలిలోని భాగంగా ఇది చేర్చబడింది.[15] ఉదాహరణకు, అనేక రకాల జంతు బలులతో ఎంత ధాన్యమును అర్పించవలెను అనుదాని గూర్చి సంఖ్యా. 15:4-10 చెప్తుంది.

## అన్వయము

### మీకు కలిగినది ఇచ్చుట (అధ్యా. 2)

మోషే నియమావళిలో ఉన్న అర్పణలకు సంబంధించిన సూచనల ప్రకారం, పెద్ద మొత్తమైనా లేదా చిన్నదైనా, ప్రజలకు కలిగినది ఇవ్వవలసినదిగా దేవుడు అడుగుతాడు. దహన బలిని అర్పించాలని అనుకొనిన ఒక ఇశ్రాయేలీయుడు ఎద్దును తెచ్చుకోవచ్చు; అతడు ఎద్దును ఇవ్వలేకపోతే, వాడు గొర్రెపిల్లను తెచ్చుకోవచ్చు; అతడు ఒక జంతువును ఇవ్వలేకపోతే, పక్షులను లేదా ధాన్యమును అర్పించుకొనవచ్చును. దేవునికి ఇచ్చుటకు గొర్రెలు లేదా పశువుల మంద (వాస్తవముగా, ఇవ్వవలసిన) లేని

ఒక వ్యవసాయకుడు తాను పండించిన పంటలో నుండి అర్పించుకొనవచ్చును.

ఒక విధంగా, అలాంటి వ్యవస్థ దేవుని ప్రజలందరినీ సమాన స్థాయిలో ఉంచుతుంది. వారు ఇవ్వగలిగే దానిలో ఉత్తమమైనది ఇవ్వవలసినదిగా ఆశించబడింది.

క్రీస్తు శిష్యులను క్రొత్తనిబంధన అదే అడుగుతుంది. వారంలో మొదటిరోజు "తాను వర్ధిల్లిన కొలది" (1 కొరింథీ. 16:2) - ఎవరో ఇతరులు వర్ధిల్లిన కొలది కాదు ఒక క్రైస్తవుడు ఇవ్వవలెను. "బీద విధవరాల"చే ఇయ్యబడిన "రెండు కాసుల" (లూకా 21:1-4) యొక్క బహుమానమును గూర్చి ఆయన తన అమోదమును చెప్పినప్పుడు ఒకని బహుమతికి ఆయన ఇచ్చు కొలత అనునది యూదుల నాయకుల కన్నా వ్యత్యాసమైనదని యేసు సూచించెను. ప్రజలు ఎంత యిచ్చునో అనునది కాదు దేవుని ఇష్టపెట్టేది; బదులు, మనకు కలిగినదానిలోనుండి మనము ఎలా ఇచ్చుచున్నాము అనునది దేవుని ఆకట్టుకుంటుంది.

కొంతమంది క్రైస్తవులకు ఈ సందేశం అవసరమైయున్నది. వారు ధనికులు మరియు తలాంతులు కలిగినవారు కాదని అనుకొంటారు, అందుచేత వారు ఏమి చేయగలరో వారు దానిని చేయలేరు లేదా వారు యెహోవా కొరకు చేయగలిగేది చేయలేరు. యేసు ప్రతి బహుమానమును గమనించును మరియు అభినందించును అని మనందరము గ్రహించవలసిన అవసరమున్నది. మనం కొంచెం మాత్రమే ఇవ్వగలిగితే, మనం ఇవ్వగలిగినంత ఎక్కువ ఇవ్వాలి. మరింత ఎక్కువ దేనినైనా భరించలేని ఒకడు దేవుని ఆదేశాల ప్రకారము ఇచ్చిన ఒక "ధాన్యపు నైవేద్యము" అనునది దేవునికి సంబంధించినంత వరకు ఎవరైనా తీసుకువచ్చే ఒక పెద్ద ఎద్దు వంటిది.

## స్వచ్ఛంద అర్పణలు (అధ్యా. 2)

లేవీయకాండము యొక్క మొదటి ఏడు అధ్యాయములలోదహన బలుల అర్పణలు, ధాన్య నైవేద్యములు, మరియు సమాధాన అర్పణలను గూర్చి మనలను ఆకర్షించవలసిన ఒక సత్యము ఏమనగా *అవి స్వచ్ఛంద అర్పణలు.* ఉదాహరణకు దహన బలులను లేదా ధాన్య నైవేద్యములను లేదా కృతజ్ఞత అర్పణలను దేవుడు ఇశ్రాయేలీయుల నుండి వ్యక్తిగతముగా కోరలేదు. (వాస్తవానికి, అలా చేయాలనుకొనినవారికి, ఈ అర్పణలను అర్పించవలసిన నియమాలను దేవుడు ఇచ్చెను.)

ఆ అంశము మనకు అర్థమాయెనా? తరచూ, ఇచ్చుటను గూర్చి ఆయన ఆజ్ఞలకు విధేయత చూపాలను అవసరతతోనే మనం దేవునికి మరియు సంఘమునకు మన అర్పణలను ఇస్తాము (1 కొరింథీ. 16:1, 2). దేవుని ఆజ్ఞను గైకొనుట మంచిది; కానీ మనము ఇవ్వాలనుకున్నాము గనుక ఇవ్వాలి గాని తప్పదు ఇవ్వాలి అని ఇవ్వడం కాదు.

సమాజములోని ప్రజలు వివిధ కారణముల వలన: జంతువులను రక్షించుట కొరకు, నివాసములేని వారికి సహాయమును కల్పించుట కొరకు, గాయపడిన ప్రముఖులకు సహాయము చేయుట కొరకు, వాతావరణమును రక్షించుటకొరకు

మరియు వివిధ రోగాలను నయము చేయుటకు సహాయము ఇవ్వాలనుకొన్నారు గనుక స్వచ్ఛందంగా ఇస్తారు. మరి అనాథలకు సహాయము చేయుటకొరకు, పరిచర్యలో సహాయము చేయుటకొరకు, సువార్తను విస్తరించుట కొరకు మరియు సంఘమును కట్టుట కొరకు మనమెంత స్వచ్ఛందంగా ఇవ్వాలి? ఖచ్చితంగా, అలాంటి విషయాలు మన హృదయములను కదలించాలి మన ఔదార్య/ఉదారతను కలిగించాలి.

పౌలు వ్రాసిన మాసిదోనియా సహోదరులు మనకు మాదిరిగా ఉండాలి,

> . . . వారు బహుశ్రమవలన పరీక్షింపబడగా, అత్యధికముగా సంతోషించి మరియు వారు నిరుపేదలైనను వారి దాతృత్వము బహుగా విస్తరించెను. ఈ కృప విషయములోను పరిశుద్ధులకొరకైన పరిచర్యలో పాలుపొందు విషయములోను మనఃపుర్వకముగా మమ్మును వేడుకొనుచు వారు తమ సామర్థ్యము కొలదియే గాక సామర్థ్యముకంటే ఎక్కువగాను తమంతటతామే యిచ్చిరని మీకు సాక్ష్యమిచ్చుచున్నాను (2 కొరింథీ. 8:2-4).

ఇశ్రాయేలీయులు దహన బలులను మరియు ధాన్య నైవేద్యములను స్వేచ్ఛార్పణగా ఇస్తే, క్రీస్తును ప్రకటించుట కొరకు మనము స్వచ్ఛందంగా మరియు ఉదారంగా ఇవ్వవద్దా?

## కొన్ని విషయాలు ప్రాముఖ్యం! (అధ్యా. 2)

ఉడికించిన ధాన్య అర్పణను గూర్చిన హెచ్చరికలు ఏదైనా దేవునికి అంగీకారమే అనిన భావనను కలిగిస్తుంది. ఇశ్రాయేలీయుడు దేవునికి ధాన్యమును అర్పణగా తేవాలనుకొంటె, ఆయన దానిని ఉడికించాలనుకొనిన విధంగా ఉడికించవచ్చును: దానిని కాల్చవచ్చును, పేల్చవచ్చును లేదా వేయించవచ్చును. ధాన్యము ఏ విధముగా తయారుచేయబడినదని కాకుండా, దేవుడు ఆ అర్పణను అంగీకరించుటను సంతోషిస్తాడు!

అయితే, వ్యక్తి అర్పణను ఎలా అర్పించాడన్నది దేవునికి అనవసరం అని చెప్పి ముగించడమనేది తప్పు! ఇది తేడాను కలిగిస్తుంది, ఉదాహరణకు, ఆయన అర్పణను పులిసిన పిండితో ఉడికించెనా లేదా పులియని దానితో ఉడికించెనా లేక అతడు దానికి ఉప్పును చెర్చేనా లేదా అను విషయములు వ్యత్యాసమును కలిగించాయి. బలిలో పులిసినది ఉన్నదా? అయితే అది అంగీకరించబడదు! అది ఉప్పు లేకుండా ఉడికించబడెనా? అయితే అది అంగీకరించబడదు!

ఆరాధనకు సంబంధించిన నియమాలను దేవుడు పట్టించుకోడని చెప్పు ప్రజలను గూర్చి పాత నిబంధన గ్రంథములో చాలా ఉదాహరణలు ఉన్నాయి. నాదాబు మరియు అబీహు దేవునికి దహన బలి అర్పణను అర్పించుటకు ఉపయోగించిన అగ్ని దేవునికి ఎటువంటి వ్యత్యాసం చూపించదు అనుకొన్నారు (లేవీయ. 10:1-11). దావీదు మందసమును యెరూషలేమునకు తరలించుచుండగా దానిని పట్టుకొనిన యెడల ఏమియు కాదని ఉజ్జా బహుశా అనుకొనెను (2 సమూ. 6:7). యాజకునకు బదులుగా, రాజుగా ఉన్న తాను దేవాలయములో దేవునికి ధూపమును వేసినను ఫర్వాలేదు అనుకొనెను (2 దిన. 26:16-23). ఈ మనుష్యులు అనుభవించిన

పర్యవసానములు కొన్ని విషయాలను దేవుడు పరిగణలోనికి తీసుకుంటాడు అను భావనను చూపిస్తాయి!

దేవునిని ఆరాధించు విషయములో నేడు ఆయన ఏదైనను పరిగణలోనికి తీసుకొనునా? మనము పాటలను పాటల పుస్తకములో నుండి పాడుతున్నామో లేక లేకుండా పాడుతున్నామో, లేదా మనము soprano, alto, tenor, లేదా bass పాడుతున్నామో దేవుడు అంతగా పట్టించుకోడు అని చాలా మంది అంగీకరిస్తారు. దేవుడు దేనిని పట్టించుకోడని దాని అర్థమా? ఎఫెసీ. 5:19 మరియు కొలస్సీ. 3:16లో హెచ్చరికలు ఇచ్చిన తరువాత మనము సరైన పాటలను పాడుతున్నామా - "కీర్తనలు, పాటలు మరియు ఆత్మీయ పాటలు" అనేవి దేవుడు పట్టించుకొంటాడు అని సూచిస్తుంది. దేవుడు పట్టించుకునేది ఏదైననూ ఉన్నదా? కొంతమంది మత గుంపులు ఈ విధంగా చెప్తున్నాయి, "ఆరాధనలో వాయిద్యములను ఉపయోగించుచున్నామా లేదా అనేది ప్రాముఖ్యం కాదు." వారు నిశ్చయముగా చెప్పగలరా? ధర్మశాస్త్రము నియమించిన అగ్నిని ఉపయోగించినట్లు, మనము పాడాలి అని వాక్యభాగము ప్రత్యేకముగా చెప్తుంది (లేవీ. 10:1-11). దేవుడు మనకు చెప్పిన దానిని మనము చెయ్యనప్పుడు దేవునిని యిష్టపెట్టుచున్నామను నిశ్చయత మనకు ఉన్నదా? సురక్షితమైన మార్గము ఏదనగా ఆయన చెప్పినది ఖచ్చితముగా చేయడమే.

ఒక సత్యము మాత్రం ఖచ్చితం: కొన్ని విషయాలు దేవుడు పట్టించుకోడు, కాని కొన్ని విషయాలు మాత్రం ఆయన తప్పక పట్టించుకొనును!

## ధాన్య నైవేద్యము: "దేవా నా పని కొరకు కృతజ్ఞతలు" (అధ్యా. 2)

తరచు నిరుద్యోగమున్న దినాలలో మరియు ఆర్థిక పరిస్థితులు కలిగినటువంటి ఈరోజుల్లో, "దేవా, నా పని కొరకు కృతజ్ఞతలు" అను పదసమూహము ప్రార్థనలో ఉపయోగించుట సరైనటువంటిది. మనము ఒత్తిడి మరియు ప్రమాదకరమైనటువంటి యుగంలో ఉన్నాము. అనేకమందికి పని/ఉద్యోగము అనేది దీవెన కంటే శాపముగా ఉంది. అయితే, ధాన్య నైవేద్యము యొక్క ప్రాముఖ్యత ఏమనగా దేవుడు పనిని దీవెనగా మరియు జీవితముకు అవసరమైనదిగా పరిగణించెనని మానవునికి చూపుట, మరియు మోషే ధర్మశాస్త్రములో ఆ ఆలోచనకు ప్రాతినిధ్యం వహించుటకు ఆయన ఈ ధాన్య నైవేద్యమును ప్రతిష్టించాడు.

ఈ అర్పణను గూర్చి ఒక అనుమాస్పదమైన అంశము ఏమనగా కొంతమంది వ్యాఖ్యానకర్తల ద్వారా దానికి ఇవ్వబడిన పేరు మరియు బైబిల్ యొక్క వెర్షన్లు. నేపథ్యము వలన హెబ్రీ పదమైన מִנְחָה (మిన్హాహ్), "ధాన్య అర్పణ"గా అనువదించబడెను (NASB; NKJV; NLT; NIV). KJVలో మాంసము లేకపోయినను "మాంస అర్పణ" అని అనువదించబడెను. సెప్టుజెంట్ లో (గ్రీకు భాషలో అనువదించబడిన పాత నిబంధన గ్రంథము) మొదటగా "బహుమానము" (δῶρον, *దోరోన్*) అని చెప్తుంది. ఇదే అర్థము పాత నిబంధనలోని ఇతర చోట్ల కూడా కనిపిస్తుంది. ఉదాహరణకు, ఆదికాండములో యాకోబు తన సహోదరుడైన ఏశావుకు "బహుమానము" పంపెను మరియు తన వృద్ధాప్యంలో ఐగుప్తులోనున్న యోసేపుకు

"బహుమానము" పంపెను (ఆది. 32:13 [14]; 43:11). ఈ నేపథ్యములలో "బహుమానము" కొరకు పదము ఉపయోగించబడినప్పుడు బహుమానము పొందుకొను వ్యక్తి యొక్కఅధికారమును మరియు గౌరవమును గుర్తిస్తున్నట్లు సూచిస్తుంది. ఇవ్వబడిన రెండు సందర్భాల్లో, బహుమానము పొందుకొన్న వ్యక్తి యొద్ద నుండి సహాయమును కోరుటను సూచిస్తుంది.[16]

దహన బలికి వ్యతిరేకముగా ధాన్య అర్పణలో మనము చూసే ఒక వ్యత్యాసము ఏమనగా ధాన్య అర్పణలో ఎటువంటి ప్రాణము తీసుకొనబడదు. మునుపు కాలము నుండే, జీవము రక్తములో ఉన్నదని దేవుడు చెప్పెను (లేవీ. 17:11, 14; ఆది. 9:4 చూడండి). జీవిత విలువను ఆయనే నిర్ణయించెను: జీవము తీసుకొనబడాలా వద్దా అనేది ఆయన ధర్మశాస్త్రముపై ఆధారపడి ఉంది. ఒకప్పుడు జీవిమును దేవుడే ప్రప్రథమంగా ఇచ్చెను, మానవుని బాధ్యత ఏమనగా ఆ జీవమును పునరుత్పత్తి చేయాలి మరియు పంటలోను ఆ జీవమును పునరుత్పత్తి చేయాలి (ఆది. 1-4). దహన బలి (హేబెలు అర్పణ) మరియు ధాన్య నైవేద్యము (కయీను అర్పణ) రెండు కూడా దేవునికి కృతజ్ఞతను మరియు ప్రతిష్టతను తెలియజేయు వ్యక్తీకరణలు (ఆది. 4). కయీను అర్పణ తిరస్కరింపబడు ప్రాముఖ్యత ఏమనగా అతడు "పొలముపంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను" (ఆది. 4:3). ఇది హేబెలు తెచ్చిన "మందలో *తొలిచూలు*"కు వ్యతిరేకముగా ఉంది (ఆది. 4:4; వక్కాణం చేర్చబడెను). లేవీయకాండము 1లో దహన బలి అర్పణకు అవసరమైన నియమాలకు తగినట్లుగా హేబెలు అర్పణ ఉంది.

ధాన్య నైవేద్యము అనునది దేవుని దీవెనలలో మానవుని కష్టార్జితమును మాత్రమే సూచించదు గానీ అర్పణ ఇచ్చువాని యొక్క మరింత కష్టమును సూచిస్తుంది. ధాన్యము కోయగానే దానియొక్క సహజ స్థితిలో అర్పించకూడదు. అది కోయబడాలి, జల్లెడ పట్టాలి, కాల్చబడాలి, మరియు కొన్నిసార్లు అర్పణకు ముందే కొన్ని భాగాలు ఉడికించాలి.

ధాన్య నైవేద్యములో మరొక ప్రాముఖ్యమైన విషయమేదనగా ఆరాధికుని కష్టార్జితము అంతయు కాదు, కానీ కేవలము ప్రతిష్టితము చేయబడిన ఒక చిన్న భాగము మాత్రమే. దేవుడు పంట కోతలో అంతటిని కోరలేదు గానీ మొదటిది మరియు ఉత్తమమైనది మాత్రమే కోరతాడు.

*అర్పణకు అవసరమైనవి* (2:1, 2, 4-7, 11-16). మొదటిగా కోరదగినది "గోధుమపిండి"యై ఉండాలి (2:1, 2). మనము నేడు అంగడిలో కొనుక్కొనే పిండి వంటిది. అది జల్లెడ పట్టబడి ఉపయోగించుకొనుటకు సిద్ధంగా ఉంటుంది. పొట్టు, దుమ్ము మరియు అనవసరమైన కణాలన్నియు తీసివేయబడ్డాయి. ఇశ్రాయేలీయుల కాలంలో, నాణ్యమైన పిండిని తయారు చేయుటకు వారు ఎక్కువ కష్టపడేవారు. ఇశ్రాయేలీయులు సామాన్యముగా తినే రొట్టె ఆకృతిలో ముతకగా ఉంటుంది.

శుభ్రపరచిన పిండి, క్రీస్తు రక్తము అను అంశము సూచిస్తుంది. దాని యొక్క స్వచ్ఛత మరియు సమత్వములో (పొట్టు మరియు గడ్డలు లేనిది) అది ఉత్తమమైనది. క్రీస్తు "పాపము లేనివాడు" (హెబ్రీ. 4:15), గనుక ఆయనలో ఎటువంటి కల్మషము లేదు. ఆయన "నిన్న, నేడు, నిరంతరం ఒక్కటేరీతిగా ఉన్నాడు" (హెబ్రీ. 13:8). "క్రీస్తు

దినమునకు నిష్కపటులును నిర్దోషులును కావలెనని" (ఫిలిప్పీ. 1:10) దేవుడు కోరుచున్నాడని పౌలు మనకు జ్ఞాపకము చేసెను. ఒక వివరణ ప్రకారంగా, "నిష్కపటము" అని అనువదించబడిన గ్రీకు పదము (εἰλικρινής, *యేయిలిక్రినేస్*), అక్షరార్థంగా "సూర్యకాంతి ద్వారా పరీక్షించబడినది."[17] కొన్నిసార్లు మట్టిపాత్ర కాల్చబడు ప్రక్రియలో పగులుతుంది, గనుక కపట వ్యాపారాలు ఆ పగుళ్లను మైనముతో పూడ్చి, అవి డాగు లేనివైనట్లు పూర్తి వెలకు అమ్ముతారు. అయితే, జాగ్రత్తగా చూసి కొనుగోలు చేయువారు సూర్యకాంతిలో పరీక్షించుట ద్వారా మైనమును గుర్తించగలరు. మైనము లేకుండా ఉండే ఈ పరీక్ష నైతిక శాస్త్రములోనికి కూడా భర్తీ చేయబడింది. ఈ ఊహాచిత్రము ప్రజలు ముతకగా ప్రవర్తించే ప్రపంచమునకు విరుద్ధంగా మన జీవితములోని స్వచ్ఛతను మరియు సమత్వమును సూచిస్తుంది.

ధాన్య అర్పణ కోరు రెండవ విషయము ఏమనగా పిండికి కొంత నూనెను చేర్చుట (2:1, 2, 4, 5, 7). ఏ విధమైన నూనె అనేది వాక్యభాగము స్పష్టము చేయలేదు గనుక, ఇది బహుశా ఒలీవ నూనె కావచ్చు, ఇది ఇశ్రాయేలీయులచే సహజంగా ఉపయోగించబడునది.[18] ధాన్యము వలె, ఇది కూడా మానవుని కష్ట ఫలమే. ఒలీవలు ఒకచోట ప్రోగుచేయబడాలి, అవి దంచబడాలి, మరియు చమురు మలినములను తీసివేయాలి. నూనెను సహజంగా వంటకు ఉపయోగించెడివారు మరి ప్రత్యేకముగా ధాన్యము/గోధుమ పిండిలో కలిపేవారు.[19] పాత నిబంధన గ్రంథములో, కొని ప్రత్యేక పనుల కొరకు దేవునిచేత ఎన్నుకొనబడిన వానిని అభిషేకించుటకు ఒలీవ నూనెను ఉపయోగించెడివారు. ఇశ్రాయేలు రాజులను మరియు చుట్టు ప్రక్కలున్న రాజులను కూడా అభిషేకించుట కొరకు ప్రవక్తలు పంపబడెను (1 రాజులు. 19:15, 16).

క్రొత్త నిబంధన గ్రంథములో, యేసుతో మరియు మెస్సీయాతో ఆయన పనిని చేయుటలో పరిశుద్ధాత్ముడు దేవుని ప్రతినిధిగా ఉండెను. యేసు బాప్తీసము సమయములో (లూకా 3:21, 22), పావురము రూపములో ఆత్మ ఆయనపై దిగివచ్చెను, మరియు క్రీస్తు గుర్తింపును గూర్చి మరియు ఆయన పరిచర్యను గూర్చి దేవుడు ప్రకటించెను. క్రీస్తు నజరేతులోని సమాజమందిరములో ఉన్నప్పుడు, ఈ పదముల ద్వారా ఆయన దేవునిచే పంపబడెనని చెప్పెను:

> ప్రభువు ఆత్మ నామీద ఉన్నది
> బీదలకు సువార్త ప్రకటించుటకై
> ఆయన నన్ను అభిషేకించెను
> చెరలోనున్నవారికి విడుదలను,
> గ్రుడ్డివారికి చూపును, (కలుగునని) ప్రకటించుటకును
> నలిగినవారిని విడిపించుటకును
> ప్రభువు హితవత్సరమును ప్రకటించుటకును
> ఆయన నన్ను పంపియున్నాడు
> (లూకా 4:18, 19).

మనలో ఆత్మ నివాసము చేయుచున్నాడు గనుక, ఆయన కుమారులమని దేవుని చేత మరియు దేవుని కొరకు మనము గుర్తించబడితిమి (అపొ. 2:38; గలతీ. 4:6; ఎఫెసీ.

1:13, 14).

మూడవ ఆవశ్యకత ఏమనగా అర్పణకు సాంబ్రాణిని జతచేయవలెను (2:1, 2). తూర్పు దేశములో ఇది అత్యంత విలువైన పరిమళం. తేనె నిషేధించబడినది (2:11) ఎందుకనగా అది పులియబడుతుంది. అయితే, సాంబ్రాణి దాని నాణ్యతను ఎక్కువ కాలం ఉంచుతుంది. వాస్తవానికి, ధూపము వేసినప్పుడు అది అగ్నిలో కాలుతుండగా దాని యొక్క పరిపూర్ణ పరిమళం బయటికి వస్తుంది. పాత నిబంధన గ్రంథములో, అది "పరిశుద్ధతకు మరియు భక్తికి" చిహ్నంగా ఉంది (cf. కీర్తనలు 141:2).[20] ఈ అర్పణలో దాని ముఖ్యతకు మూలము "జ్ఞాపకార్థము" అను పదములో కనిపిస్తుంది (2:2). సాధారణంగా, కాల్చబడిన ధాన్యము మరియు రొట్టె ఆనందదాయకమైన సువాసనను తీసుకురాదు కానీ, సాంబ్రాణిని జతచేయుట వలన కాల్చిన వాసన కప్పిపుచ్చి, ఈ రెండింటి వాసన దేవుని యెదుట సువాసనను వెదజల్లు హోమముగా ఉంటుంది. మనము సహాయము చేయలేము గానీ బలిపీఠము పైని సాంబ్రాణిలో ప్రార్థన చిత్రమును చూడగలము. "నీ ప్రార్థనలును, నీ ధర్మకార్యములును దేవుని సన్నిధికి జ్ఞాపకార్థముగా చేరినవి" అని దూత కోర్నేలితో చెప్పు మాటలను మనము జ్ఞాపకము చేసుకొనుచున్నాము (అపొ. 10:4). ప్రకటన గ్రంథములో, అతి పరిశుద్ధ స్థలమైన, దేవుని ఆలయములోని సింహాసనము యెదుటకు ధూపము వెళ్లుట అనేది పరిశుద్ధుల ప్రార్థనతో అనుసంధానం చేయబడియుంది (ప్రకటన 5:8; 8:3).

క్రీస్తు నిజ రూపముగా ఉండుట, జ్ఞాపకార్థముగా దేవునికి ప్రార్థనలను అర్పించుట - క్రీస్తు, పాపములేనివాడుగా (నాణ్యత కలిగిన పిండివలె), ఆత్మ చేత అభిషేకించబడినవాడిగా (నూనె), తన తండ్రికి ప్రార్థన చేస్తున్నవానిగా (సాంబ్రాణి) చూడగలము. హెబ్రీయులకు 5:7 ఈ విధముగా చెప్తుంది, "శరీరధారియైయున్న దినములలో మహా రోదనతోను కన్నీళ్లతోను, తన్ను మరణము నుండి రక్షింపగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి యున్నందున ఆయన అంగీకరింపబడెను."

ఈ అర్పణకు మరియు ఇతర అర్పణలన్నిటికీ అవసరమైన నాలుగవ ఆవశ్యకత ఏమనగా ఉప్పు (2:13). సాధారణంగా ఉప్పు అనేది మన భోజనములలో ముఖ్యమైన పదార్థముగా ఉంది. అయితే, ప్రాచీన తూర్పు సంస్కృతులలో ఉప్పుకు మరొక ప్రాముఖ్యత ఉంది. ఒక ఒప్పందం చేసుకొనిన పిమ్మట ఉప్పును కలిగియున్న ఆహారమును తినుట అనేది నిబంధనలో నిలిచియుండుట లేదా స్నేహమునకు కట్టుబడియుందునని ప్రమాణము చేసుకొను పద్ధతిని సూచిస్తుంది. యాకోబు తన మామయైన లాబానుతో చేసుకొనిన నిబంధనలో కనిపిస్తుంది (ఆది. 31:44-46). ఇశ్రాయేలుతో దేవుని నిబంధనను ఇది ప్రత్యేకముగా తెలియజేస్తుంది (సంఖ్యా. 18:19; 2 దిన. 13:5).

ఈ భావనలను క్రీస్తు యొక్క నిజ రూపమునకు అన్వయించిన యెడల, ఆయన రక్తము లేకుండా మనకు మరియు దేవునికి మధ్య ఎటువంటి నిబంధన లేనట్లు కనిపిస్తుంది. దేవునికి మరియు నూతన ఇశ్రాయేలు (సంఘము)నకు మధ్య నూతన నిబంధనను గూర్చి యిర్మీయా ప్రవక్త ప్రవచించినప్పుడు, ఇది పాత నిబంధనకు వేరుగా ఉంటుంది అని ఆయన చెప్పెను (యిర్మీ. 31:31-34). ఆ నిబంధనను గూర్చిన

పదములు హెబ్రీయులకు 8:8-12లో పునరావృతం చేయబడెను. ఆ క్రొత్త నిబంధనలో వ్యత్యాసము చూపించు లక్షణములలో ఒకటి ఏమనగా "వారి దోషముల విషయమై దయగలిగి వారి పాపములను ఇకను ఎన్నడును జ్ఞాపకము చేసికొనను" (హెబ్రీ. 8:12). క్రీస్తు రక్తము ద్వారానే మనము దేవునికి సమీపముగా ఉండగలము (హెబ్రీ. 9:14-16). మన విధేయతను బాప్తీసము ద్వారా నిబంధనతో జతపరచినప్పుడు, ఆ నిబంధన (ఉప్పు) ముద్ర వలె పనిచేస్తుంది (అపొ. 2:38; ఎఫెసీ. 1:7).

*బలిపీఠము యొద్ద పాలుపొందుట* (2:2, 9). అధ్యాయము 1లో వివరించబడిన దహన బలులలో, ఏ అర్పణ కూడా ఇతరులతో పంచబడలేదు. అది కేవలము పరిపూర్ణంగా దేవునికే అర్పించబడెను. అయితే, ధాన్య నైవేద్యమును గూర్చిన ఆజ్ఞలలో, పిండి లేదా ధాన్యములలో కొద్దిగా మాత్రమే ఇతర పదార్థములతో కలిపి దేవుని యెదుట అర్పించబడెను. అర్పణలోని మిగిలిన భాగము కూడా పరిశుద్ధమైనదిగానే పరిగణించబడెను (2:3, 10), కానీ యాజకులు తమ సొంత వినియోగం కొరకు మిగిలినది ఉంచుకొనుట అనుమతించబడింది. ఎందుకంటే, లేవీ గోత్రము ఇశ్రాయేలు యొక్క యాజక గోత్రముగా ఎన్నుకొనబడింది కాబట్టి, వారికి సహకారము, ఆహారముతో సహా, ఇచ్చే బాధ్యత ఇతర గోత్రాలకు ఉంది. దేవుడు ఈ విషయమును కానుకలు, దశమభాగములను గూర్చి ముందు ఇవ్వబడిన నియమాలు మరియు అవసరతలలో జోడించాడు. లేవీ గోత్రము ఇశ్రాయేలీయులకు యాజక గోత్రముగా ఉండుటకు ప్రత్యేకపరచబడెను గనుక, వారి ఆహారముతో సహా ఇతర గోత్రములవారిచే అందించబడవలెను.

యాజకుల పని "పరిశుద్ధమైనదిగా" ఎంచబడెను. అందువలన, ప్రత్యక్ష గుడారముతో సంబంధించి యాజకులు ముట్టిన ప్రతిదీ, ధరించిన ప్రతిదీ లేదా వారు చేసిన పనియంతయు పరిశుద్ధమైనదిగా పరిగణించబడెను. యాజకులు దేవునితో ప్రత్యేకమైన సంబంధం కలిగినవారు మరియు వారి ప్రవర్తన మరియు స్వభావము అత్యంత ప్రాముఖ్యమైనది.

క్రైస్తవులముగా దేవునితో మనము ప్రత్యేకమైన సంబంధము కలిగిన వారము గనుక మన స్వభావము మరియు ప్రవర్తన అత్యంత ప్రాముఖ్యమైనవిగా పరిగణించబడును అని మనకు జ్ఞాపకము చేయబడుతుంది. పేతురు ఈ విధముగా చెప్పెను,

> యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మసంబంధమైన బలులనర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలెనుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నాము . . . అయితే మీరు చీకటిలోనుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచినా వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, *యేర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు* (1 పేతురు 2:5-9; వక్కాణం చేర్చబడెను).

*దేవునికి పనిని అర్పణగా అర్పించుట.* ప్రారంభం నుండే పని అనేది మానవునితో దేవునికున్న సంబంధములో భాగము. శాపమునకు మునుపే అది ఉంది (ఆది. 2:15).

వాగ్దాన దేశమైన కనాను దేశమును ఇశ్రాయేలీయులు స్వాధీనము చేసుకొనుట అనునది వారికంటే (ఇశ్రాయేలీయుల) మునుపు ఉన్నటువంటి నివాసులను వెళ్లగొట్టుట ద్వారా దేవుడు వారికిచ్చు వాగ్దాన భూమిని, పండ్ల తోటలను, ద్రాక్షా తోటలను పండించుటకు పిలుపుగా ఉంది. వారి నిరంతర ఉత్పాదకత వారి భౌతిక శ్రేయస్సు కొరకు మాత్రమే కాదుగానీ, వారి ద్వారా కొనసాగింపబడు వాగ్దాన సంతానము యొక్క నిరంతర కొనసాగింపు (ఆది. 12:1-3; 22:18). ఇశ్రాయేలు దేవుడు ఏర్పరచుకొనిన మొదటి రాజ్యము, మరియు ఆ రాజ్యములో వారి పని వారియొక్క ఆత్మీయ మరియు భౌతిక శ్రేయస్సుకు/పరిపూర్ణతను నిర్ధారిస్తుంది.[21]

నేడు ఆత్మీయ ఇశ్రాయేలుగా పిలువబడిన సంఘము కూడా అదే. మనము దేవుని పొలములో మరియు ద్రాక్షాతోటలలో అనగా మనుష్యుల ప్రపంచములో పనిచేయువారము. ఫలితము అదే విధంగా ఉంటుంది, అదేమనగా భౌతిక మరియు ఆత్మీయ శ్రేయస్సు కొరకు దేవుని దీవెనలు. రాజ్యములో మనము రోజంతా పనిచేయువారమైనను లేదా సగము సమయము పనిచేయువారమైనను, మన పని యొక్క ఫలము దేవునికి అర్పించాలి అని మనకు జ్ఞాపకము చేయబడుతుంది.

మన దేవునితో మరియు దేవుని కొరకు అను విషయమును వర్ణించుటకు పౌలు 1 కొరింథీయులకు 3:9లో మూడు పదములను ఉపయోగించెను: “మేము దేవుని జతపనివారమై యున్నాము; మీరు దేవుని వ్యవసాయమును దేవుని గృహమునై యున్నారు.” వచనములు 5 నుండి 8 వరకు, పని చేయుట ముఖ్యమైనది కానీ దాని పెరుగుదల పరిమాణం మాత్రం దేవునిచే నిర్ణయించబడుతుంది అని ఆయన ఒత్తి చెప్పెను. ఇశ్రాయేలీయులు ప్రథమ ఫలమును మరియు ఉత్తమమైనదానిని దేవునికి అర్పించిన రీతిగానే, ఆయన రాజ్యములో మనము నాణ్యతతో కూడిన పనిని చేయాలి మరియు మన పని యొక్క నాణ్యతను కాలము మరియు తీర్పు బయలు పరుస్తాయి అని పౌలు చెప్పెను:

> దేవుడు నాకనుగ్రహించిన కృపచొప్పున నేను నేర్పరి యైన శిల్పకారునివలె పునాదివేసితిని, మరియొకడు దాని మీద కట్టుచున్నాడు; ప్రతివాడు దానిమీద ఏలాగు కట్టుచున్నాడో జాగ్రత్తగా చూచు కొనవలెను, వేయబడినది తప్ప, మరియొక పునాది ఎవడును వేయనేరడు; ఈ పునాది యేసుక్రీస్తే. ఎవడైనను ఈ పునాదిమీద బంగారము, వెండి, వెలగల రాళ్లు, కర్ర, గడ్డి, కొయ్యకాలు మొదలైనవాటితో కట్టినయెడల వాని వాని పని కనబడును, ఆ దినము దానిని తేటపరచును, అది అగ్నిచేత బయలు పరచబడును. మరియు వాని వాని పని యెట్టిదో దానిని అగ్నియే పరీక్షించును. పునాదిమీద ఒకడు కట్టిన పని నిలిచినయెడల వాడు జీతము పుచ్చుకొనును. ఒకని పని కాల్చివేయబడిన యెడల వానికి నష్టము కలుగును; అతడు తనమట్టుకు రక్షింపబడును గాని అగ్నిలో నుండి తప్పించుకొన్నట్టు రక్షింపబడును (1 కొరింథీ. 3:10-15).

*ముగింపు.* మన కష్టమంతటిలో దీవించి దానిని అభివృద్ధి చేసేది దేవుడే. ఆ దీవెనలకు ప్రతిఫలంగా దేవుడు కోరేది మన విధేయతతో కూడిన కృతజ్ఞత మరియు స్తుతి. “క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ

కలుగునుగాక. ఆమేన్” (ఎఫెసీ. 3:21) అని పౌలు చాటించెను. Max Tarbet

---

సూచనలు

[1]Clyde M. Woods, *Leviticus-Numbers-Deuteronomy*, The Living Way Commentary on the Old Testament, vol. 2 (Shreveport, La.: Lambert Book House, 1974), 6. [2]R. Laird Harris, “Leviticus,” in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990), 541. [3]మిన్హాహ్ ను KJV “మాంసము అర్పణ” అని అనువదిస్తుంది, ఇది “మధ్య యుగములో ‘ఆహారము అర్పణ’ కొరకు సంబోధించు వాక్యము” (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 49). “మాంసము సమర్పణ” అనేది ఆధునిక కాలంలోని పాఠకులను తప్పుదారి పట్టిస్తుంది ఎందుకనగా జంతువుల మాంసము ఈ అర్పణలో ఉండదు గనుక. [4]Bill T. Arnold and Bryan E. Beyer, *Encountering the Old Testament* (Grand Rapids, Mich.: Baker Books, 1999), 120. [5]George A. F. Knight, *Leviticus*, The Daily Study Bible (Philadelphia: Westminster Press, 1981), 18. [6]Gerhard von Rad, *Old Testament Theology*, trans. D. M. G. Stalker (New York: Harper & Row, 1962), 257. [7]Jacob Milgrom, “The Book of Leviticus,” in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon (Nashville: Abingdon Press, 1971), 69. [8]Erhard S. Gerstenberger, *Leviticus: A Commentary*, trans. Douglas W. Stott, The Old Testament Library (Louisville: Westminster John Knox Press, 1996), 42. [9]“కుండ” అను పదమునకు ఉపయోగించిన (מַרְחֶשֶׁת, మర్హెషేత్) మూతతో ఉన్నటువంటి రొట్టెలు. (Ludwig Koehler and Walter Baumgartner, *The Hebrew and Aramaic Lexicon of the Old Testament*, study ed., trans. and ed. M. E. J. Richardson [Boston: Brill, 2001], 1:634.) [10]Jacob Milgrom, *Leviticus 1-16*, The Anchor Bible (New York: Doubleday, 1991), 188-90.

[11]Harrison, 54. 2 దిన. 31:5. [12]Ibid., 55. “పులిపిండి” క్రొత్త నిబంధనలో ప్రతికూల భావనతో ఉపయోగించబడింది (మత్తయి 16:6; 1 కొరింథీ. 5:8) మరియు సానుకూల భావముతో కూడా ఉపయోగించబడెను (మత్తయి 13:33). పులిపిండి యొక్క ప్రాముఖ్యమైన లక్షణం ఏమనగా అది బహుగా విస్తరించి వాతావరణమును ప్రభావితం చేస్తుంది. అది మధ్యస్థతగా ఉంటుంది. దాని ప్రభావం చెడ్డదా, మంచిదా అనేది నేపథ్యంపై ఆధారపడి ఉంటుంది. [13]Woods, 7. [14]F. Meyrick, “Leviticus,” in *The Pulpit Commentary*, vol. 2, *Leviticus, Numbers*, ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 23. [15]“ధాన్య నైవేద్యం అనేది ‘దహన బలితో’ మరియు ‘సమాధానార్థ అర్పణతో’ పాటుగా తరచు దేవునికి అర్పించబడుతుంది (ఉదా. లేవీ. 9:4, 17; 14:10, 20, 21, 31; 23:13, 37; సంఖ్యా. 8:8)” (Richard E. Averbeck, “Sacrifices and Offerings,” in *Dictionary of the Old Testament: Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker [Downers Grove, Ill.: InterVarsity Press, 2003], 714). [16]S. H. Kellogg, *The Book of Leviticus*, 3rd ed. (n.p.: A. C. Armstrong and Son, 1899; reprint, Minneapolis: Klock & Klock Christian Publishers, 1978), 63. [17]Friedrich Buchsel, “εἰλικρινής,” in *Theological Dictionary of the New Testament*, ed. Gerhard Kittel, trans. and ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 2:397. [18]తూర్పు సమీపమున ఉన్న వారి ద్వారా ఇది నేటికి ఉపయోగించబడుతుంది. [19]Harrison, 50. [20]Ibid.

[21]Kellogg, 66.